ముందుకు సాగని రెవెన్యూ పనులు

- ట్రేడ్ లైసెన్సులు, మ్యుటేషన్ల జారీలో జాప్యం
- కార్యాలయం చుట్టూ ప్రజల ప్రదక్షిణలు
- వందల సంఖ్యలో ఫైళ్ల పెండింగ్..!
- దళారులుగా కిందిస్థాయి సిబ్బంది
- బల్దియా ఆదాయానికి గండి

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెవెన్యూ పనులు ముందుకు సాగడంలేదు. చిన్న చిన్న పనుల నుంచి ఇంటి నిర్మాణ అనుమతుల వరకు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. బల్దియా చుట్టూ తిరుగుతున్నా పనులు కావడం లేదని నగరవాసులు వాపోతున్నారు. పర్మినెంట్ డిప్యూటీ కమిషనర్ లేకపోవడంతో ఫైళ్లకు మోక్షం కలగడం లేదు. వందల సంఖ్యలో ఫైళ్లు పెండింగ్ ఉండగా, పరిశీలించేవారు లేరు. ఇన్‌చార్జి డీసీగా జయకుమార్‌కు బాధ్యతలు అప్పగించినా, ఆయన శానిటరీ విభాగానికి చెందిన అధికారి కావడం, రెవెన్యూపై పట్టు లేకపోవడంతో పనులు ముందుకు వెళ్లడం లేదని తెలుస్తోంది.

ఇద్దరు ఆర్‌వోలున్నా పనులకు అంతరాయం..

కార్పొరేషన్‌కు రెవెన్యూ విభాగం ప్రధాన ఆదాయ వనరు. గత కొన్ని నెలలుగా ఈ విభాగం సుప్తావస్థలో ఉంది. సరియైన అధికారిని నియమించలేరు. డీసీగా రాజేంద్రకుమార్ రిటైర్ అయిన తర్వాత ఆయన స్థానంలో ఎవరు రాలేదు. ఇద్దరు ఆర్‌వోలున్నా పనుల్లో ముందడగు పడటంలేదు. గత డిసెంబర్ నెల నుంచి పనులు ముందుకు


నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయం

సాగడం లేదు. ఆస్తిపన్నుల వసూళ్లలో బిజీగా ఉన్న అధికారులు ఇతర పనులపై పెద్దగా శ్రద్ధ వహించలేదు. పాత ఇంటిని తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం చేసుకున్న దరఖాస్తులే ఎక్కువ. మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఫైళ్లు కూడా ముందుకు సాగడం లేదు. ఒకే ఇంటికి రెండు నెంబర్లు కేటాయించడం. రెండు డిమాండ్ నోటీసులు ఇవ్వడం, ఆస్తిపన్ను చెల్లించినా ఇప్పటికీ ఆన్‌లైన్‌లో డ్యూ చూపించడం వంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. శిథిలావస్థలోని ఇళ్లు, నివాస యోగ్యం లేని ఇళ్లకు సైతం డిమాండ్ నోటీసులు ఇచ్చారు. వెకెంట్ లాండ్ టాక్స్‌లకు సంబంధించి పన్ను చెల్లిస్తామన్న బల్దియాలోని రెవెన్యూ సిబ్బంది తీసుకోవడం లేదని కొందరు వాపోతున్నారు. కొత్త కాలనీవాసులకు ఇంటినెంబర్ కేటాయింపులో కూడా తీవ్ర జాప్యం జరుగుతోంది. నల్లా కనెక్షన్ కోసం దరఖాస్తుచేసుకున్న కనెక్షన్ ఇవ్వడానికి సిబ్బంది ముందుకు రావడం లేదు. ట్రేడ్‌లైసెన్స్‌ల జారీలో కూడా తీవ్ర జాప్యం సాగుతోంది. నగరంలో ఐదంతస్తుల భవనాన్ని మొదటి అంతస్తు కమర్షియల్‌గా చూపిస్తూ.. మిగతా వాటిని రెసిడెన్షియల్‌గా చూపిస్తూ బల్దియా ఆదాయానికి కొందరు అధికారులు గండికొడుతున్నారు. ఆస్తిపన్నుల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి నిర్ణీత సమయంలో అనుమతులు ఇస్తే సంబంధిత పన్నులు చెల్లిస్తారు. అనుమతుల్లో జాప్యం కారణంగా బల్దియాకు వచ్చే ఆదాయం రాకుండా పోతోంది. బల్దియాలో డీసీ స్థాయి రెవెన్యూ అధికారి లేకపోవడంతో కొందరు కిందిస్థాయి సిబ్బంది, ఆపరేటర్లు, సహాయకులు దళారులు అందినకాడికి దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

శివారు గ్రామాల సమస్యలే ఎక్కువ

కార్పొరేషన్‌లో విలీనమైన విలీన గ్రామాల్లోని ప్రజలకు సమస్యలు ఎక్కువ వస్తున్నాయి. ముబారక్‌నగర్, గూపన్‌పల్లి, బోర్గాం (పి), పాంగ్రా, సారంగపూర్ గ్రామస్తులకు చెందిన సమస్యలు ఎక్కువగా పెండింగ్‌లో ఉంటున్నాయి.

సమస్యలకు చెక్ పెడతాం



కార్పొరేషన్‌కు డిప్యూటీ కమిషనర్ నియామకమయ్యారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం. సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలి. దళారులను నమ్మవద్దు.

– దిలీప్‌కుమార్, బల్దియా కమిషనర్

అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ, బీఆర్ఎస్


కులాస్‌పూర్‌లో సబ్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- పాత డిజైన్ ప్రకారమే 'మంచిప్ప' పనులు
- 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని కంజర్, కులాస్‌పూర్, చిన్నాపూర్, బాడ్సి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులు, శివాలయం ప్రహరీకి భూమిపూజ చేశారు. అంగన్‌వాడీ భవనాలు, ఆరోగ్య సబ్‌సెంటర్లు, బాడ్సిలో సొసైటీ గోదాం, కార్యాలయం, సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనకు, కాంగ్రెస్ 18 నెలల పాలన గురించి ప్రజలు బేరీజు చేసుకోవాలని సూచించారు.విడతలవారీగా కులసంఘాలకు నిధులు కేటాయిస్తామని, గ్రామాల అభివృద్ధి బాధ్యత తనదేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కవిత ఇప్పుడు బీసీల కోసం ఉద్యమిస్తుందని, పదేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగంగా మంచిప్ప వద్ద పాత డిజైన్ ప్రకారమే పనులు కొనసాగేలా త్వరలో జీవో విడుదల అవుతుందని, ప్రతి గుంటకు నీరందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు.

మనం రామభక్తులం.. బీజేపీ వాళ్లు మోదీ భక్తులు..

బీజేపీ వారు మోదీ భక్తులని, మనమంతా రామభక్తులమని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. పన్నులరూపేణ తెలంగాణ నుంచి రూపాయి చెల్లిస్తే.. కేంద్రం తిరిగి కేవలం 42పైసలు మాత్రమే ఇస్తుందని, మిగతా డబ్బులు యూపీ, బీహార్ వంటి రాష్ట్రాలకు తరలిస్తుందని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు గులాంగిరి చేస్తున్నారని, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. కార్యక్రమాల్లో నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ గోర్కంటి లింగన్న, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, డీసీఓ శ్రీనివాస్‌రావు, డీసీసీబీ డీజీఎం లింబాద్రి, నాయకులు గంగాప్రసాద్, ప్రతాప్, మహిపాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గంగారెడ్డి, దిలావర్ హుస్సేన్, సాయన్న, రవి, పోశెట్టి, మల్లయ్య, జగదీశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


బాడ్సిలో సొసైటీ గోదాం ప్రారంభిస్తూ..

ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది

నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. కంఠేశ్వర్ బైపాస్ వద్దగల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా పీడీ, పీఈటీ అసోసియేషన్ వైస్ చైర్మన్ బొబ్బిలి నర్సయ్య , అధ్యక్షులు నాంచారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి రంగు కృష్ణంరాజు, ట్రెజరర్ గణేష్ నిజామాబాద్ ప్రైవేట్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ప్రశాంత్ , పీఈటీ, పీడీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేంద్రచారి, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

షెడ్డు నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సంఘం సభ్యులు

నిజామాబాద్ రూరల్ : నగరంలోని నాందేవ్‌వాడలోని ఆరే మరాఠా సమాజ్ సంఘం షెడ్డు నిర్మాణానికి సభ్యులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఎంపీ అర్వింద్ మంజూరు చేసిన నిధులతో పనులు ప్రారంభించినట్లు సభ్యులు తెలిపారు. ఆర్య మరాఠా సమాజ్ సంఘ అధ్యక్షులు దిగంబరావ్ పవర్, డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎర్రం సుధీర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బంజారా సేవా సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరశివారులోని పాంగ్రా బ్యాంక్ కాలనీలోని కమ్యూనిటీ భవనంలో బంజారాల ప్రత్యేక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేనావత్ శ్రీహరి ఆధ్వర్యంలో బంజారా సేవా సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామావత్ మోహన్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ పీర్‌సింగ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రంజ్యానాయక్, బన్నీనాయక్, ఎం.కిషన్‌నాయక్, సంయుక్త కార్యదర్శులుగా మోతిలాల్, జోర్‌సింగ్, బానోత్ రంజ్యానాయక్, కిషన్‌నాయక్, రాములునాయక్‌తోపాటు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గసభ్యులను సేనావత్ శ్రీహరి సన్మానించారు. కార్యక్రమంలో బంజారా నాయకులు బాదావత్ శంకర్‌నాయక్, బానోత్ గోపాల్‌నాయక్, మాజీ ఎంపీపీ ప్రేమ్‌నాయక్,రాజశేఖర్,రవి తదితరులున్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి



ఇందల్వాయి: మండలంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని సెర్ప్ ఐబీ డైరెక్టర్ భారతి అన్నారు. ఇందల్వాయి రైతు వేదికలో మహిళా సంఘాల సభ్యులతో ఆమె శుక్రవారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన మహిళా సంఘాల పదాతిపతులు సంఘంలోని సభ్యులందరికీ రుణాలు అందేలా వారు రుణాన్ని సకాలంలో చెల్లించేలా కృషి చేయాలని సూచించారు.కామారెడ్డి జిల్లా నుంచి వచ్చిన సీఆర్పీలు మహిళా సంఘాల అధ్యక్షులకు ఆర్థిక పద్దుల నిర్వహణ సభ్యులతో సమన్వయం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం సువర్ణ, ఐబీ డీపీఎం శ్రీనివాస్, ఏటీఎం సరోజిని, సీసీ ఉదయ్ తదితరులున్నారు.

నేటి చిత్రం


గుంతలు పడిన బర్ధిపూర్ రోడ్డు..

గుంతలమయంగా బర్ధిపూర్ రోడ్డు..

డిచ్‌పల్లి: మండలంలోని కేశాపూర్ క్రాస్ రోడ్డు నుంచి బర్ధిపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కంకరతేలి గుంతలమయంగా మారింది. ఏప్రిల్ 19న ఈ బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు రూ.60లక్షల తో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. దీంతోఈరోడ్డు గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

– గంగాధర్, బర్ధిపూర్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 నిజామాబాద్ రూరల్ - 97053 46541

డ్యూటీకి డుమ్మా కొట్టేవారిపై చర్యలు

- విచారణ చేపడుతున్న డీసీ రవిబాబు
- ఇప్పటికే పలువురి గుర్తింపు
- మెమోలు ఇవ్వనున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో విధులు నిర్వహించకున్నా వేతనాలు పొందేవారిపై కమిషనర్ దిలీప్ కుమార్ చర్యలకు ఉపక్రమించారు. ఈనెల 25న ''డ్యూటీ చేయకున్నా ఠంచన్‌గా వేతనాలు'' పేరుతో వచ్చిన కథనానికి బల్దియా కమిషనర్ స్పందించారు. డిప్యూటీ కమిషనర్ రవిబాబును విచారించాల్సిందిగా ఆదేశించారు. దాంతో శుక్రవారం


డీసీ రవిబాబు

అకౌంట్స్ సెక్షన్, రెవెన్యూ విభాగంలో కూడా విచారించారు. వీరిలో కొందరు ఉద్యోగులు డ్యూటీకి రాకున్నా వేతనాలు పొందుతున్నట్లు విచారణలో వెల్లడైంది. డుమ్మాకొడుతున్నవారికి పూర్తివేతనం ఇవ్వాలని సిఫారసు చేసినవారికి మెమోలు ఇవ్వనున్నట్లు తెలిసింది. సాక్షి కథనంతో గత ప్రజాప్రతినిధుల వద్ద పనులు చేసే సిబ్బందిలో ఒకరిద్దరు శుక్రవారం విధులకు హాజరయ్యారు. మరికొందరు అస్సలురాలేదు. ఇలాంటి ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు ఉంటాయని కమిషనర్ దిలీప్ కుమార్ హెచ్చరించినట్లు తెలిసింది.

సీఎంను విమర్శించే స్థాయి ప్రశాంత్‌రెడ్డికి లేదు

తెయూ(డిచ్‌పల్లి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఓర్వలేక మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజా సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తున్న సీఎంను విమర్శించే స్థాయి ప్రశాంత్‌రెడ్డికి లేదన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగేష్‌రెడ్డి మాట్లాడారు. స్థానిక ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని నగేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ చిన్నోల్ల నర్సయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు పులి వెంకటేశ్వరరావు, సుదాం శ్రీనివాస్, రాధ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర వహించాలి

నిజామాబాద్ సిటీ : స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కృషిచేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్‌గౌడ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విపుల్‌గౌడ్ మాట్లాడారు. పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు వస్తాయని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేయాలని కోరారు. త్వరలో సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, బింగి శుభం, మోసిన్‌ఖాన్, దినేష్ కుమార్, దీక్షిత్ కుమార్, సయూద్ ముద్దశీర్, సర్ఫరాజ్,అక్రం, ఫైజల్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కంజర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ
- అదనపు కలెక్టర్ అంకిత్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గురుకులాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. శుక్రవారం మండలంలోని కంజర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కిచెన్, విద్యార్థులకు అందించే భోజనం, తరగతి గదులు, హాస్టల్, లైబ్రరీని పరిశీలించారు. అనంతరం అంకిత్ మాట్లాడుతూ గురుకులంలో 608 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని తెలిపారు. విష పురుగులు రాకుండా చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ విజయలలిత, సిబ్బంది ఉన్నారు.


పాఠశాలలో వంటను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

డిచ్‌పల్లి: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని విద్యార్థినులకు మండల ఆరోగ్య విస్తరణాధికారి (హెచ్‌ఈవో) వై.శంకర్ సూచించారు. శుక్రవారం ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఈవో శంకర్ మాట్లాడారు. పాఠశాల చుట్టూ పరిసరాలను, మెస్ హాల్, వంట గదులను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ నళిని కి సూచించారు. విద్యార్థినులు పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే రోగనిరోధక శక్తి పెరిగి ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు గంగుబాయి, వెంకట్ రెడ్డి, ఉదయ, ఎంఎల్‌హెచ్‌పీ మలేహ సుల్తానా, కీర్తన, గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత, ఆశా కార్యకర్తలు సంధ్య, నిర్మల, మంజుల, నిరోషా, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి


కంఠేశ్వరాలయంలో మొక్కలు నాటుతున్న అధికారులు

నిజామాబాద్‌రూరల్: నగరంలోని కంఠేశ్వర్ వద్ద గల నీలకంఠేశ్వరాలయం, మాధవనగర్‌లోని దత్త సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా ఆలయాల్లో ఉసిరి చెట్టు, జువ్వి చెట్టు, సంపంగి చెట్టు, వివిధ రకాల పువ్వుల మొక్కలు నాటాలని ఆదేశించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీరాం రవీందర్ , ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెలాఖరులోగా ఆస్తిపన్ను చెల్లించాలి

నిజామాబాద్ సిటీ : నగర ప్రజలు చెల్లించాల్సిన ఆస్తిపన్ను (2025–26) ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు ఈనెలాఖరులోగా చెల్లించాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు కోరారు. శుక్రవారం బల్దియా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వడ్డీలేకుండా ఆస్తిపన్ను చెల్లించడానికి ఈనెల 30 వరకు గడువు ఉందన్నారు. ఈ నెలాఖరు తర్వాత 2 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సమాచారం మున్సిపల్ వాహనాలు, చెత్త సేకరించే వాహనాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఆధ్యాత్మికం

సింగంపల్లిలో బోనాల పండుగ


బోనాల ఊరేగింపుతో వెళ్తున్న మహిళలు

మోపాల్: మండలంలోని సింగంపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాలక్ష్మీ ఆలయ ఐదో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులందరూ బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. గంగపుత్రులు వల కొప్పును ప్రదర్శించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర



ధర్పల్లి: మండల కేంద్రంలోని గోవర్ధనగిరిపై కొలువైన జగన్నాథ స్వామి రథయాత్ర వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారిని రథంపై ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

విధుల్లో చేరిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్‌సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆర్‌వోగా విధులు నిర్వహించిన ఎంఏ నజీర్‌కు పదోన్నతి లభించింది. వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలో విధులు నిర్వర్తించే నజీర్ డిప్యుటేషన్‌పై బల్దియాకు వచ్చి ఆర్వోగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయనకు పదోన్నతి లభించడంతో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా నియామకమయ్యారు. శుక్రవారం బల్దియా కమిషనర్ దిలీప్ కుమార్‌ను కలిసి జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ రవిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,900	వెండి(కిలో)	1,10,500
22 క్యారెట్స్	90,372	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	70	100	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	15	30
వంకాయ	30	60	గోబిపువ్వు	20	40
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కన్నప్ప-10.40,3.40,7.10, 10.35
స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.30, 1.55
మార్గన్(తెలుగు)-5.25, 10.50
స్క్రీన్-3 కన్నప్ప(తెలుగు)-12.25
కుబేర(తెలుగు)-3.50, 7.15, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కన్నప్ప(తెలుగు)-11.20, 3.00, 6.40, 10.20
స్క్రీన్-2 కుబేర(తెలుగు-11.40, 3.20, 7.00, 10.40
స్క్రీన్-3 ఎఫ్ వన్ (తెలుగు)-10.05,1.20
మార్గన్(తెలుగు)-4.35
ఎఫ్ వన్ (ఇంగ్లిష్)-7.25, 10.40
స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ (హిందీ)-10.10, 4.30, 10.50
మా (హిందీ)-1.35, 7.55
విజయ్ కుబేర దేవి కన్నప్ప
నటరాజ్ మా (హిందీ) లలితామహల్ మార్గన్

సంక్షిప్తం

భరత నాట్యంలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

నిజామాబాద్ రూరల్: తమిళనాడులోని వెల్లూరులోని గోల్డెన్‌టెంపుల్ అమ్మవారి సన్నిధిలో జిల్లా కేంద్రానికి చెందిన సిద్దార్థ కళాక్షేత్రానికి చెందిన 27 మంది విద్యార్థినులు భరత నాట్యం, కూచిపూడి పోటీలు నిర్వహించారు. ఆషాడం అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం ఈపోటీలు జరగగా, శనివారం తిరుపతిలోని వేంకటేశ్వర స్వామి సన్నిధిలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని తెనే సాయిబాబా ఆలయంలో ప్రతి ఆదివారం సిద్దార్థ కళాక్షేత్రంలో కూచిపూడి, భరత నాట్యం క్లాసులు నిర్వహిస్తామన్నారు.

తెలంగాణ విద్యుత్ ఉద్యమకారులకు సన్మానం..

సుభాష్‌నగర్: తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర సాంకేతిక సభ్యులు కె రఘు, ట్రాన్స్ కో డైరెక్టర్ (ట్రాన్స్‌మిషన్)గా నియమితులైన గాదె సంపత్‌రావును జిల్లా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జేఏసీ కో కన్వీనర్ తోట రాజశేఖర్, టీపీడీఏ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాయిని నర్సింహులు శుక్రవారం హైదరాబాద్‌లో శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

డీవీకె స్ఫూర్తితో ఉద్యమిద్దాం

సిరికొండ: సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి అమరుడు డీవీ కృష్ణ స్ఫూర్తితో ఉద్యమిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి వి ప్రభాకర్ అన్నారు. మండలంలోని తూంపల్లి గ్రామంలో డీవీకె 3వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణ, బాల్‌రెడ్డి, దేవారం, సురేష్, రమేష్, కిషోర్, దామోదర్, సాయారెడ్డి, బాబన్న, లింబాద్రి, రమేష్, భూమగౌడ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ సభ్యత్వ నమోదు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బన్సల్ కళాశాలలో శుక్రవారం ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, కంఠేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, గణేష్ ప్రేమ్, సన్నీ తదితరులున్నారు.